# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## జాతీయ వార్తలు

తేదీ: 23.05.2024 సమయం: 17.05 గంటలు

## ముఖ్యాంశాలు

1. దేశ ప్రజలు ఆకాంక్షించిన విధంగా దేశాన్ని త్వరితగతిన వికసిత భారత్ గా మార్చడంలో ప్రస్తుత ఎన్నికల ప్రాముఖ్య త గురించి ప్రజలందరికీ తెలుసని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు నరేంద్రమోదీ అన్నారు.
2. ఈ నెల 20న జరిగిన ఐదో దశ లోక్ సభ ఎన్నికలలో 62.20 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని భారత ఎన్నికల సంఘం తెలిపింది.
3. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా బుద్ధ పూర్ణిమ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.
4. నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ పై యువతకు శిక్షణ ఇచ్చేందుకు రంగం సిద్ధమైందని సమాచార ప్రచార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు చెప్పారు.

**PM-INTERVIEW:** మనందరం ఆకాంక్షించిన విధంగా దేశాన్ని త్వరితగతిన వికసిత భారత్ గా మార్చడంలో ప్రస్తుత ఎన్నికల ప్రాముఖ్య త గురించి ప్రజలందరికీ తెలుసని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు నరేంద్రమోదీ అన్నారు. ఒక ఇంటర్వ్యూలో నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో అవినీతి వ్యతిరేక ఓటర్లు , ప్రభుత్వ పథకాల లబ్ధిదారులూ తన వెంటే ఉన్నారని చెప్పారు. వీరితో పాటు , త్వరితగతిన దేశం అభివృద్ధిని కాంక్షించే

సమాజంలోని భారీ వర్గం కూడా తన కు, బీజేపీకి దన్నుగా నిలిచారని అన్నారు. ఇటీవలి కాలంలో, ముఖ్యంగా కొవిడ్-19 మహమ్మరి తరువాత, భారతదేశం ప్రపంచంలో అతి వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచిందని నరేంద్రమోదీ అన్నారు.**(NSD)**

**FIFTH PHASE-VOTER TURNOUT :** ఈ నెల 20న జరిగిన ఐదో దశ లోక్ సభ ఎన్నికలలో 62.20 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని భారత ఎన్నికల సంఘం తెలిపింది. వీరిలో సుమారు 61.48 శాతం పురుషులు, 63 శాతం మంది మహిళలు, 21.96 శాతం మంది 3వ జెండర్ ఓటర్లు ఉన్నారని తెలిపింది. పశ్చిమ బెంగాల్ లో అత్యధికంగా మహిళా ఓటర్లు 78.43 శాతం ఓటు వేయగా, రెండవ స్థానంలో ఉన్న ఒడిషాలో 74.77 శాతం, మహారాష్ట్రలో అత్యల్పంగా 55.63 శాతం మహిళలు ఓటు వేశారు. 3వ జెండర్ విభాగంలో పశ్చిమ బెంగాల్లో 38.22 శాతం, జార్ఖండ్ లో 37.50 శాతం, బీహార్ లో అత్యల్పంగా 6 శాతం ఓటు వేశారు. జమ్మూ కశ్మీర్ లో 59.10 శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. కాగా బీహార్ లో 56.76 శాతం , జార్ఖండ్ లో 63.21 శాతం, మహారాష్ట్రంలో 56.89 శాతం, ఒడిషాలో 73.50 శాతం నమోదు కాగా, ఉత్తరప్రదేశ్ లో 58.02 శాతం పోలింగ్ నమోదైందని తెలిపింది. 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత రాష్ట్రాల్లోని 49 లోక్ సభస్థానాల్లో ఈ విడతో ఎన్నికలు జరిగాయి. .**(NSD)**

**PM-Rally Haryana:** ఇండికూటమి దేశం కంటే తమ కుటుంబాల అభివృద్ధికే ప్రాముఖ్యత ఇస్తోందని, ప్రధానమంత్రి, సీనియర్ BJP నేత నరేంద్రమోదీ ఆరోపించారు. హర్యానాలోని మహేంద్రఘర్ లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ.. గడచిన ఐద దశల ఎన్నికల్లో ఇండి కూటమి ఇప్పటికే ఓడిపోయిందని, ఎలక్షన్ కమిషన్ డేటాను గురించి , EVMల పనితీరుని గురించి ప్రశ్నిస్తూ నిరాధారమైన ఆరోపణలను చేస్తోందని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాలుగా ఒక ర్యాంక్ ఒక పెన్షన్ ను వ్యతిరేకించడం ద్వారా మాజీ సైనికోద్యోగులకు నమ్మకద్రోహం చేస్తోందని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఒక ర్యాంక్ ఒక పెన్షన్ ను అమలు పరచటానికి 1.25 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిందని మోదీ

అన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇదే నియోజకవర్గంలో నిన్న ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ... బీజేపీ తమ అగ్నివీర్ పథకంతో భారత సైనిక వ్యవస్థను అవమానించిందని ఆరోపించారు. ఇండికూటమి అధికారంలోకి వస్తే ఆ పథకాన్ని రద్దు చేస్తుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. BJP పిట్టింగ్ MP ధరమ్ వీర్ చౌదరిని మరలా బరిలోకి దింపగా, కాంగ్రెస్ పార్టీ తమ MLA రావ్ ధన్ సింగ్ కు టికెట్ ఇచ్చింది.**(NSD)**

**AP CEO COUNTING :** జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కౌంటింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ రోజు రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఈరోజు ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఓట్ల లెక్కింపు కోసం చేసిన ఏర్పాట్లపై సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ప్రణాళిక బద్ధంగా ముందస్తు ఏర్పాట్లు చేయటం వల్ల కచ్చితమైన ఎన్నికల ఫలితాలను త్వరగా వెల్లడించవచ్చని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.**(NSD)**

**BUDDA JAYANTHI:** ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా బుద్ధ పూర్ణిమ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మన దేశంతో పాటు నేపాల్, భూటాన్, బర్మా, థాయిలాండ్, టిబెట్, కొరియా, లావోస్, వియత్నాం, మంగోలియా, కంబోడియా, సింగపూర్, ఇండోనేషియా, శ్రీలంక వంటి ప్రపంచ దేశాలలో బౌద్ధులు, హిందువులు బుద్ధ పూర్ణిమ పర్వదినం జరుపుకున్నారు. బుద్ధుడు పుట్టిన, జ్ఞానోదయం పొందిన, నిర్వాణం చెందిన వైశాఖ పౌర్ణమిని బుద్ధ పౌర్ణమిగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా బౌద్ధ క్షేత్రాలలో పతాకాన్ని ఎగురవేశారు. బౌద్ధ స్తూపాలకు ప్రార్థనలు జరిపారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని మహేంద్ర హిల్స్ లో బుద్ధ పౌర్ణమి వేడుకలు

ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వేడుకలకు హాజరయ్యారు.హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లోని బుద్ధ విగ్రహం వద్ద కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లోని బుద్ధవనంలో ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. **(NSD)**

**ARUNACHAL- BUDDHA PURNIMA :** అరుణాల్ ప్రదేశ్ లోని తావాంగ్ జిల్లాలో తక్త్ సంగ్ గొంపాలో భారత సైన్యం స్థానికులతో కలిసి బుద్ధ పూర్ణిమ పండగను జరుపుకుంది. ఈ సందర్భంగా భారత సైన్యం తక్త్ సంగ్ గ్రామంలో పలు వేడుకలు, కార్యక్రమాలు నిర్వహించింది. వైద్య శిబిరం మొదలైనవి ఈ కార్యక్రమాల్లో ఉన్నాయి. **(NSD)**

**UJANI BOAT MISHAP IN MAHARASHTRA :** మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో ఉజాన్ని రిజర్వాయర్ లో మునిగిపోయిన పడవ నుంచి ఈరోజు మొత్తం ఆరు మృతదేహాలను వెలికితీశారు. వీరిలో ముగ్గరు పురుషులు, ఒక మహిళ, ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఒకరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారని జాతీయ విపత్తు స్పందన దళం తెలిపింది. ఈ ప్రమాదం మంగళవారం జరిగిన సంగతి తెలిసిందే. గత రెండ్రోజుల నుంచి ఎన్డీఆర్ఎఫ్ గల్లంతైన వారికోసం గాలిస్తోంది. కాగా మరొక సంఘటనలో ఆహ్మద్ నగర్ జిల్లాలోని ప్రవర నదిలో సహాయ రక్షణ పనిలో ఉన్న రాష్ట్రవిపత్తు స్పందన దళం సిబ్బంది ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అకోలాలో నదిలో ఇద్దరు పిల్లలు మునిగిపోతుండగా, వారిని కాపాడేందుకు ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగారు. ఈ పిల్లలను రక్షించే క్రమంలో సిబ్బంది పడవ ప్రమాదంలో చిక్కుకుపోవడంతో ముగ్గురు సిబ్బంది గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు.**(NSD)**

**ISRAEL-HAMAS :** హమాస్ లో నిర్బంధితులు, కాల్పుల విరమణ పరోక్ష చర్యలకు సంబంధించి ఇజ్రాయోల్ యుద్ధ క్యాబినెట్ కొత్త మార్గదర్శకాలను ఆమోదించింది.

నిర్బంధితులను విడుదల చేసి, తిరిగి పంపించేందుకు సంప్రదింపులు కొనసాగించాలని యుద్ధ క్యాబినెట్ మస్సాద్ అధినేత డేవిడ్ బార్నీయా, షీన్ బెట్ డైరెక్టర్ రోనేన్ బారీలతో కూడిన బృందానికి తెలిపిందని మీడియా నివేదికలను బట్టి తెలుస్తోంది. అక్టోబర్ 7న హమాస్ తీవ్రవాద సంస్థ నాహల్ ఔజ్ బేస్ నుంచి ఐదుగురు మహిళ సైనికులను నిర్బంధించి తీసుకెళ్తున్న వీడియోను ఆ సైనికుల కుటుంబాలు విడుదల చేసిన తర్వాత యుద్ధక్యాబినెట్ తొలిసారి సమావేశం అయింది.**(NSD)**

**I&B-SECY VISIT :** నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ పై యువతకు శిక్షణ ఇచ్చేందుకు రంగం సిద్ధమైందని సమాచార ప్రచార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు చెప్పారు. ఈరోజు ఆయన మీడియాతో చెన్నైలో మాట్లాడుతూ.. 3 లక్షల వేల కోట్ల విలువైన చిత్రనిర్మాణ పరిశ్రమలోని వివిధ ఆధునిక నైపుణ్యాల విభాగాల్లో, నైపుణ్యం అవసరముందని చెప్పారు. ఈ పరిశ్రమకు అవసరమైన సరఫరాలను సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అందిస్తుందన్నారు. సమాచార ప్రసాదర శాఖలోని మీడియా అధిపతులతో ఆయన చర్చలు జరిపి సమాచార ప్రసార శాఖ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రణాళికలు రూపొందించాలని ప్రోత్సాహించారు. సంజయ్ జాజు చెన్నైలో ఒక రోజు పర్యటన పరిపారు.
**.(NSD)**

**DETAILED STOCKS :** బొంబాయి స్టాక్ ఎక్స్ ఛేంజ్, జాతీయ స్టాక్ ఎక్స్ ఛేంజ్ లు ఈరోజు అత్యధిక లాభాలతో ముగిశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 1197 పాయింట్లు పెరిగి 75 వేల 418 పాయింట్ల వద్ద జాతీయ స్టాక్ ఎక్స్ ఛేంజ్ సూచీ నిఫ్టీ 370 పాయింట్ల లాభంతో 22 వేల 968 పాయింట్ల వద్ద ఈనాటి లావాదేవీలను ముగించాయి. వీఎస్సీల్లో 27 కంపనీలు అంటే మహీంద్ర అండ్ మహీంద్ర, లార్సన్ టూబ్రో, యాక్సిక్ బ్యాంక్ లాభాల బాట పట్టాయి. **(NSD)**

**ARUNACHAL- BUDDHA PURNIMA :** In Arunachal Pradesh, Indian Army joins locals and celebrated Buddha Purnima at Taktsang Gompa in Tawang district. Indian Army on the occasion organized a series of events to celebrate Buddha Purnima in Taktsang village. The celebration commenced with a comprehensive medical camp,

where healthcare professionals provided free medical check-ups, consultations and essential medicines to villagers. The camp aimed to address the healthcare needs of the community and ensure access to quality medical services. Apart from this a volleyball championship was also held for the youth of the area. The festivities continued with a community lunch, offering a delightful array of local cuisines.

**BUDDHA JAYANTHI:** Buddha Purnima is being celebrated today. It not only marks the day when Gautam Buddha was born, but also the day when he attained Nirvana under the Mahabodhi tree at Bodh Gaya. This day is commemorated by Buddhists and Hindus all over the world, and is a major festival in countries like India, Nepal, Bhutan, Burma, Thailand, Tibet, Korea, Laos, Vietnam, Mongolia, Cambodia, Singapore, Indonesia and Sri Lanka. Budha Purnima has been celebrated with spiritual fervour today. Several special programmes have been held across the state. Chief Minister A Revanth Reddy took part in a programme held at Maha Buddha Vihar at Secunderabad this afternoon. Special programmes also held at Budhavanam in Nagarjuna Sagar.

**DETAILED STOCKS :** Sensex and Nifty hit record highs; gained more than 1 and half a percent each today amid mixed queues from the Global share markets. The BSE Sensex rose 1197 points, or 1.61 percent, to close at a record 75,418. The NSE Nifty spiked 370 points, or 1.64 percent, and settled at record 22,968. In the broader market at the BSE, the Mid-Cap index increased by 0.52 percent while the Small-cap index added 0.27 percent. In the Sensex Index, which is a pack of 30 companies, shares of 27 companies appreciated, 3 companies declined.Mahendra and Mahendra rose 3.55 percent, Larson and Tubro gained 3.38 percent and Axis Bank rose 3.3 percent.On the otherhand, Sunpharma dropped 2.94 percent, Power Grid declined 1.86 percent and NTPC slipped 0.43 percent.In sectoral indices at the BSE, 18 Sectors registered gains, 2 witnessed losses. Auto Sector rose 2.3 Percent, Capital Goods gained 2.2 Percent and Bankex added nearly 2 Percent. On the other hand, Healthcare fell 0.61 percent and Metal shed 0.4 percent.The overall Market breadth was negative, as the shares of 1762 companies advanced, 2071 companies declined and 112 companies remain unchanged.

**PM-INTERVIEW:** Prime Minister and Senior BJP Leader Narendra Modi said that people across the country know that this is an important election which will ensure that we reach Viksit Bharat at the speed of the country's aspirations. In an interview the Prime Minister said that in the present elections the anti-corruption voter is with him and so is the beneficiary voter. He said, along with it, a large section of the society which wants India to progress rapidly is also firmly backing him and BJP. Modi said, India in recent years, especially after the Covid-19 pandemic, has managed to emerge as one of the fastest-growing major economies. **(NSD)**

**UJANI BOAT MISHAP IN MAHARASHTRA :** The National Disaster Response Force (NDRF) has recovered all six bodies today from the capsized boat in the Ujani

Reservoir in Solapur district of Maharashtra. Among the recovered bodies are three men, one woman, and two children, while one person had managed to swim to shore when the accident occurred on Tuesday. NDRF teams had been searching for the missing people for the past two days.

**FIFTH PHASE-VOTER TURNOUT :** A total of 62.20 percent of voter turnout was recorded in the fifth phase of Lok Sabha Elections, which was held on the 20th of May. Among them, there were nearly 61.48 percent males, 63.00 percent females, and 21.96 percent third-gender individuals. According to the Election Commission, the highest female voter turnout was in West Bengal with 78.43 percent, followed by Odisha with 74.77 percent. Maharashtra recorded the lowest female voter turnout of 55.32 percent, followed by Jammu and Kashmir with 55.63 percent. In the third-gender category, West Bengal recorded the highest percentage with 38.22 percent voter turnout, followed by Jharkhand with 37.50 percent. Bihar recorded the lowest voter turnout in the third-gender category with only 6 percent. The Election Commission said, that Jammu and Kashmir recorded a voter turnout of 59.10 percent, while Bihar saw a turnout of 56.76 percent, Jharkhand saw a poll percentage of 63.21 percent, Ladakh recorded 71.82 percent voter turnout, Maharashtra recorded around 56.89 percent, Odisha saw 73.50 percent voter turnout, Uttar Pradesh recorded around 58.02 percent, and West Bengal saw a turnout of around 78.45 percent. In this phase, 49 Parliamentary Constituencies spread over six States and two Union Territories went to polls. A total of 695 candidates were in the electoral fray in this phase of elections. The voting took place peacefully in 14 seats of Uttar Pradesh, 13 of Maharashtra, seven of West Bengal, five each of Odisha and Bihar, three seats of Jharkhand along with one each in the Union Territories of Jammu and Kashmir and Ladakh.

**AP-CEO COUNTING:** Andhra Pradesh Chief Electoral Officer(CEO) Mukesh Kumar Meena has directed the Election Officers of all districts to make strict arrangements for the counting of votes to be held on June 4. He held a video conference today with all the districts election officials from the state secretariat and reviewed the arrangements for the counting of votes. During the conference, CEO said that all advance arrangements should be made in a planned manner so that accurate results can be announced quickly following the guidelines of the Election Commission of India. NSD 8

**I&B-SECY VISIT :** The Secretary for Information and Broadcasting Sanjay Jaju today said that the national centre of excellence to train the youth on animation and visual effects is on the anvil. Speaking to the media in Chennai he said that the three lakh crore worth industry in film production needs skills in various facets of modern techniques. He said that the centre of excellence would cater to the requirements coming from the Industry. The Secretary also held discussions with the media heads of Information and Broadcasting and encouraged them to prepare a roadmap to take forward the objectives of the Ministry. The Secretary was on a one day tour to Chennai.

**ISRAEL-HAMAS : **Israel War cabinet has approved new guidelines regarding the hostage-ceasefire indirect talks with Hamas. According to media reports, the war cabinet has communicated to the negotiating team including Mossad Chief David Barnea and Shin Bet Director, Ronen Bar to continue negotiations for the return of the hostages. The war cabinet had met after the families of the hostages released footage of the abduction of five female soldiers from Nahal Oz base by Hamas on October 7. At least 128 hostages are still in Hamas custody.